కొనసాగుతున్న సీసీఐ సాధన కమిటీ దీక్షలు

దీక్షలో కూర్చున్న బీఆర్ఎస్ నాయకులు

ఎదులాపురం, ఏప్రిల్ 2 : ఆదిలాబాద్‌లో మూతపడ్డ భారత సిమెంట్ పరిశ్రమ(సీసీఐ) పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ సీసీఐ సాధన కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట చేపట్టిన రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. బుధవారం దీక్షలు 15వ రోజుకు చేరుకోగా వ్యవసాయ కార్మిక సంఘం, బీఆర్ఎస్ నాయకులు కూర్చుకున్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయాలని నినాదాలు చేశారు. దీక్షలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడు లంక రాఘవులు, బీఆర్ఎస్ బీసీ విభాగం పట్టణ అధ్యక్షుడు దాసరి రమేశ్, నాయకులు పొచ్చక్క, ఆరిఫా, ఈరన్న, గంగయ్య, హన్మాండ్లు, అశోక్, దాసరి రవీందర్, ఎన్ స్వామి, ఆశన్న కూర్చున్నారు.

మౌలిక వసతులు కల్పించాలి

ఎదులాపురం,ఏప్రిల్ 2 : ఆదిలాబాద్ రూరల్ మండలంలోని నిషాన్‌ఘాట్ , మావల మండలంలోని 170 సర్వేలో గుడిసెలు వేసుకొని నివాసముంటున్న పేదలకు మౌలిక వసతులు కల్పించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ముడుపు ప్రభాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఆదిలాబాద్ కలెక్టరేట్ ఎదుట చేపట్టిన రిలే నిరాహార దీక్షలు బుధవారం 17వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలో కాలనీవాసులు సమస్యలు పరిష్కరించాలని నినాదాలు చేశారు. కార్యక్రమంలో నాయకులు కుంటాల రాములు, అమీనా పాల్గొన్నారు.

రైతులు పంట వివరాలు నమోదు చేసుకోవాలి

లక్ష్మణచాంద, ఏప్రిల్ 2: రైతులు వరి పంట వివరాలు నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి వసంత్ రావు తెలిపారు. లక్ష్మణచాంద మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన రైతులు తమ పరిధిలోని రైతు వేదికల వద్ద తమ పేర్లను నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు.

నేడు చలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ

ఎదులాపురం, ఏప్రిల్ 2 : హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ సుమారు 400 ఎకరాల భూమిని అమ్మకానికి సిద్ధం చేస్తున్నటువంటి రేవంత్ రెడ్డి సర్కార్‌కు వ్యతిరేకంగా గురువారం చలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు ఏబీవీపీ జిల్లా కన్వీనర్ ఖడ్సే అక్షయ్ ఒక ప్రకటనలో తెలిపారు. వేలాది మంది అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కార్యకర్తలతో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీని ముట్టడించనున్నట్లు పేర్కొన్నారు.

నీటి సమస్యలు తలెత్తకుండా చూడాలి

ఇచ్చోడ, ఏప్రిల్ 2: గ్రామాల్లో నీటి సమస్యలు తలెత్తకుండా చూడాలని ఎంపీడీవో లక్ష్మణ్ సూచించారు. బుధవారం ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలంలోని హరినాయక్ తండా, బాజ్జిపేట్ గ్రామాలను సందర్శించారు. వాటర్ ట్యాంకులు, మోటర్లు, చేతి పంపులను పరిశీలించారు. గ్రామాల్లో నీటి సమస్య ఏర్పడితే ప్రత్యామ్నాయం ఏర్పాటు చేయాలని సూచించారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

దరఖాస్తు చేసుకోవాలి

ఇచ్చోడ, ఏప్రిల్ 2: నిరుద్యోగ యువతీ యువకులు రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో లక్ష్మణ్ అన్నారు. బుధవారం ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడలోని ఎంపీడీవో కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశారు. నిరుద్యోగుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ

ఎదులాపురం, ఏప్రిల్ 2: ఆదిలాబాద్‌లోని జై జవాన్ నగర్‌లో తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ ఘటన బుధవారం వెలుగులోకి వచ్చింది. టూ టౌన్ సీఐ కరుణాకర్ రావ్ తెలిపిన వివరాల ప్రకారం.. లక్ష్మి కుటుంబ సమేతంగా ఈ నెల 1వ తేదీన మహారాష్ట్రలోని బోరికి శుభకార్యానికి వెళ్లారు. ఇంటి వద్ద ఉన్న ఇద్దరు కూతుళ్లు ఇంటికి తాళం వేసి పొరిగి ఇంట్లో పడుకున్నారు. బుధవారం ఉదయం ఇంటికి వెళ్లగా తాళం పగలగొట్టి ఉంది. దీంతో తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చారు. ఇంట్లో సామగ్రి చిందర వందరగా పడి ఉండడంతోపాటు బీరువాలో ఉన్న మూడు గ్రాముల బంగారు నగలు, రెండు తులాల వెండి కనిపించలేదు. దీంతో ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు

ఇంద్రవెల్లి ఇన్‌చార్జి ఎంపీడీవోగా జీవన్‌రెడ్డి

ఇంద్రవెల్లి, ఏప్రిల్ 2: ఇంద్రవెల్లి ఎంపీడీవోగా విధులు నిర్వహిస్తున్న భాస్కర్ రెండు నెలలు సెలవుపై వెళ్లగా మండల ఎంపీవోగా విధులు నిర్వహిస్తున్న జీవన్‌రెడ్డిని ఇన్‌చార్జి ఎంపీడీవోగా జిల్లా అధికారులు నియమించడంతో బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఏపీవో జాదవ్ శ్రీనివాస్ ఉన్నారు.

ఒకరికి జైలు

కుభీర్, ఏప్రిల్ 2 : కుభీర్ మండలంలోని ఓ గ్రామానికి చెందిన అజయ్ చంద్రకాంత్ తిరుమందాస్ పై కేసు నమోదు కాగా అసిస్టెంట్ సెషన్ కోర్టు న్యాయమూర్తి మూడు సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ.4 వేల జరిమానా విధించారు.



ధన్నూర్(బీ)లో ఎండిపోతున్న జొన్న పంట

కుచులాపూర్‌లో 300 ఫీట్లు తవ్వించిన చుక్క నీరు రాని బోరు బావి

అడుగంటిన జలాలు.. ఎండుతున్న పంటలు

బోథ్, ఏప్రిల్ 2 : ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలంలో యాసంగి కింద రైతులు సాగు చేస్తున్న జొన్న, నువ్వుల పంటలు ఎండిపోతున్నాయి. భూగర్భజలాలు అడుగంటిపోవడంతో బోరు బావుల్లో నీరు రావడం లేదు. పెరిగే దశలో ఉన్న జొన్న, నువ్వు పంటలకు నీటితడులు అందక ఎండు ముఖం పడుతున్నాయి. ధన్నూర్(బీ), కుచులాపూర్, పొచ్చెర, కౌఠ(బీ), కన్గుట్ట, బోథ్ గ్రామాలకు చెందిన పలువురు రైతుల పంటలు నీరందక ఎండుతున్నాయి.

సెగ్రిగేషన్ షెడ్డుకు మరమ్మతు

నార్నూర్, ఏప్రిల్ 2 : ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండలం భీంపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని గోండుగూడ సమీపంలో ఏర్పాటు చేసిన సెగ్రిగేషన్ షెడ్డుకు మరమ్మతు చేపట్టామని పంచాయతీ కార్యదర్శి శంకర్ తెలిపారు. సోమవారం నమస్తే తెలంగాణలో ప్రచురితమైన అధ్వానంగా సెగ్రిగేషన్ షెడ్డు అనే కథనానికి పంచాయతీ కార్యదర్శి శంకర్ స్పందించి మరమ్మతు చేయించారు. సేంద్రియ ఎరువులు తయారు చేస్తామని ఆయన తెలిపారు.

భీంపూర్‌లో సెగ్రిగేషన్ షెడ్డుకు మరమ్మతు చేస్తున్న సిబ్బంది

తల్లికి తోడుగా..చిన్నారులు

తల్లితో కలిసి ఇటుక పనులు చేస్తున్న చిన్నారులు

బోథ్, ఏప్రిల్ 2: ఆదిలాబాద్ జిల్లా బోథ్ బస్టాండ్ గోడ నిర్మాణ పనులు జరుగుతున్నాయి. బుధవారం ఓ మహిళ తన చిన్నారులను వెంట పెట్టుకొని కూలీ పనులకు వెళ్లింది. ఆడిపాడే వయస్సున్న చిన్నారులు తమ తల్లికి తోడుగా ఇటుకలు పేరుస్తూ కనిపించారు. వారు పిల్లలైనా తల్లికి తోడుగా పని చేస్తూ కనిపించిన ఆ చిత్రమే ఇది..

సమస్యల పరిష్కారానికి కృషి

సాకేరలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే జాదవ్ అనిల్

బోథ్, ఏప్రిల్ 2: గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ అన్నారు. బుధవారం సొనాల మండలంలోని సాకేర గ్రామంలో పర్యటించారు. మొదటగా సూర్యనగర్‌లోని జగదాంబ దేవి సంత్ సేవాలాల్ మహారాజ్ ఆలయంలో పూజలు చేశారు. సాకేర గ్రామంలో పర్యటిస్తూ యువకులతో ముచ్చటించారు. సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

హత్యాయత్నం కేసులో ఒకరి అరెస్ట్

ఎదులాపురం, ఏప్రిల్ 2: హత్యాయత్నం కేసులో ఒకరిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు వన్ టౌన్ సీఐ సునీల్ కుమార్ తెలిపారు. బుధవారం ఆదిలాబాద్‌లోని ఖిల్లాకు చెందిన అస్లం తన చిన్ననాన్న కొడుకు ఇమ్రాన్ ఖాన్(25)పై ఇనుప రాడ్‌తో తలపై దాడి తీవ్రంగా గాయపర్చాడు. గమనించిన కుటుంబీకులు, స్థానికులు రిమ్స్‌కు తరలించారు. ఇమ్రాన్ ఖాన్ కుటుంబీకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అస్లంపై హత్యా యత్నం కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

బాలుడి మెడలో నుంచి లాకెట్ చోరీ

ఎదులాపురం, ఏప్రిల్ 2: ఆదిలాబాద్‌లోని గాంధీనగర్‌లో నివాసముండే గౌరల రాజేశ్వర్ మనుమడు స్మృతుల్ ఇంటి వద్ద రోడ్డుపై ఆడుకుంటున్నాడు. బాలుడి మెడలో ఒక గ్రాము బంగారం లాకెట్ అదే కాలనీలో నివాసం ఉండే రాకేశ్ చూసి బాలుడికి పేప్సి కొని ఇచ్చి లాకెట్‌ను కాజేశాడు. మనుమడి మెడలో లాకెట్ కనబడకపోవడంతో రాజేశ్వరి పరిశీంచింది. అనంతరం టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఇచ్చిన ఫిర్యాదు మేరకు పట్టణంలో గాలింపు చర్యలు చేపట్టగా అనుమానంతో అదే కాలనీకి చెందిన రాకేశ్‌ను అదుపులోకి తీసుకొని విచారించారు. అనంతరం నేరం ఒప్పుకోవడంతో రిమాండ్‌కు తరలించారు.

జొన్నల కేంద్రం ఏర్పాటు చేయాలి

నాయబ్ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న రైతులు

బజార్‌హత్నూర్, ఏప్రిల్ 2: ఆదిలాబాద్ జిల్లా బజార్‌హత్నూర్‌లో జొన్నల కేంద్రం సబ్‌సెంటర్ ఏర్పాటు చేయాలని 100 మంది రైతులు బుధవారం మండల కేంద్రంలోని పీఏసీఎస్ కార్యాలయంలో సమావేశమయ్యారు. అనంతరం నాయబ్ తహసీల్దార్ హరిలాల్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ మండలంలోని 30 గ్రామ పంచాయతీల్లో 700 ఎకరాల్లో పండించిన జొన్న పంటను ఇచ్చోడకు తీసుకెళ్లి మార్కెట్ యార్డులో అమ్ముకోవాలంటే రైతులకు దూరభారంతో పాటు ప్రయాణ ఖర్చులు అధికమవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కావున బజార్‌హత్నూర్‌లోనే జొన్నల మార్కెట్ సబ్‌సెంటర్‌ను ఏర్పాటు చేసి రైతుల కష్టాలను గట్టెకించాలని కోరారు. లేనిచో కలెక్టరేట్ ముట్టడికి మండలంలోని రైతులు తరలివస్తారని పేర్కొన్నారు. అంతేకాకుండా మండల కేంద్రంలో ప్రభుత్వ స్థలాన్ని గుర్తించి శాశ్వత మార్కెట్ సబ్ సెంటర్‌కు స్థలం కేటయించాలని నాయబ్ తహసీల్దార్‌ను కోరారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ మేకల వెంకన్న, మాజీ జడ్పీటీసీ నర్సయ్య, డైరెక్టర్ చట్ల వినిల్, రైతులు నాగభూషణ్, రమణ, డుబ్బుల శేఖర్, రవి, రాము, చట్ల విలాస్, పాండు, విఠల్, వినాయక్ పాల్గొన్నారు.

పల్సి గ్రామాన్ని తక్షణమే మండలంగా ఏర్పాటు చేయాలి

కుభీర్, ఏప్రిల్ 2 : పల్సి గ్రామాన్ని తక్షణమే మండలంగా ఏర్పాటు చేయాలని గ్రామ యువకులు, రాజకీయ నాయకులు, ప్రజలు కోరుతున్నారు. బుధవారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 2016 సర్వసభ్య సమావేశంలో పల్సి గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని తీర్మానించడం జరిగిందన్నారు. కుభీర్ మండలానికి ప్రజలు రావాలంటే దూరభారం అవుతుందన్న ఉద్దేశంతో అన్ని వసతులు ఉండి చుట్టు పక్కల అన్ని గ్రామాలకు దగ్గరలో అనుకూలంగా ఉన్న గ్రామమైనటువంటి పల్సి గ్రామాన్ని మండలంగా ఏర్పాటు చేయాలన్నారు. లేనిచో ప్రభుత్వ కార్యాలయాల ముట్టడి, రాస్తారోకోలు, నిరాహార దీక్షలు చేయడానికి ప్రజలంతా సిద్ధంగా ఉన్నారన్నారు. ఎమ్మెల్యే రామారావు పటేల్ తక్షణమే స్పందించి పల్సి గ్రామాన్ని మండలంగా ప్రకటించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. కార్యక్రమంలో మండల సాధన సమితి సభ్యులు, గ్రామ యువకులు, రాజకీయ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

హత్యాయత్నానికి ప్రయత్నించిన వ్యక్తికి ఏడేళ్ల జైలు

నిర్మల్ చైన్‌గేట్/సోన్, ఏప్రిల్ 2 : హత్యాయత్నానికి ప్రయత్నించిన వ్యక్తికి నిర్మల్ న్యాయస్థానం ఏడేళ్ల జైలు శిక్ష, జరిమానా విధించింది. కోర్టు సమన్వయ అధికారి దల్లుసింగ్ తెలిపిన వివరాల ప్రకారం.. సోన్ మండలం కడ్తాల్ గ్రామానికి చెందిన గుర్రం భీమన్న ఆటో నడుపుతూ జీవనం కొనసాగిస్తున్నాడు. 12 ఏప్రిల్ 2023న మధ్యాహ్న సమయంలో ఇంటి నుంచి వెళ్లి అదే గ్రామంలో హోటల్‌నందు కూర్చున్నాడు. అదే గ్రామానికి చెందిన కుడుకల పోశెట్టితో ఆ హోటల్ వద్ద గొడవ జరిగింది. దీంతో పోశెట్టి పక్కన ఉన్న పగిలిన బీర్‌సీసాతో భీమన్నను పొడిచాడు. వెంటనే అక్కడ ఉన్న పలువురు అడ్డుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న భీమన్న భార్య ఘటనా స్థలానికి చేరుకుని చికిత్స నిమిత్తం నిర్మల్ ప్రభుత్వ దవాఖానకు తీసుకెళ్లారు. సోన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టి చార్జిషీట్ దాఖలు చేసి కోర్టులో హాజరుపరిచారు. అడిషనల్ పీపీ రమణారావు కోర్టులో సాక్షులను ప్రవేశపెట్టి నేరం రుజువు చేశారు. దీంతో అసిస్టెంట్ సెషన్స్ జడ్జి శ్రీనివాస్ పోశెట్టికి ఏడు సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ. 3 వేలు జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారు.

మహనీయుల జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలి

ఎదులాపురం: మాట్లాడుతున్న ఆదిలాబాద్ కలెక్టర్, ఎస్పీ

ఎదులాపురం, ఏప్రిల్ 2 : మహనీయుల జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా అధికారులు, సంఘ నాయకులకు సూచించారు. షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఆదిలాబాద్ కలెక్టరేట్‌లో నిర్వహించిన డాక్టర్ బాబూ జగ్జీవన్ రాం, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలకు సంబంధించి నిర్వహించిన సన్నాహక సమావేశంలో కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ అఖిల్ మహాజన్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 5వ తేదీన బాబూ జగ్జీవన్ రాం 118వ జయంతి, 14న 134వ అంబేద్కర్ జయంతిని జిల్లాలో ఘనంగా నిర్వహించేందుకు మున్సిపల్, పంచాయతి, విద్యుత్, తదితర శాఖల అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. మహనీయుల చరిత్రను భావితరాలకు తెలియజేసే విధంగా పాఠశాల స్థాయి నుంచి విద్యార్థులకు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేసేందుకు విద్యాశాఖ అన్ని ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఎస్టీయూ భవన్‌లో జయంతి వేడుకలు నిర్వహించనున్న సందర్భంగా వసతులు, భోజన సౌకర్యం, మజ్జిగ , సదుపాయాలకు సంబంధించి ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. అనంతరం ఎస్పీ అఖిల్‌మహాజన్ మాట్లాడుతూ పోలీస్ శాఖ తరపున గట్టి బందోబస్తును ఏర్పాటు చేయాలని, బెల్ట్ దుకాణాలు మూసివేయించాలని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, ఆర్డీవో వినోద్ కుమార్, డీఎస్సీడీవో భగత్ సునీతాకుమారి, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు సన్మానం

ఎదులాపురం, ఏప్రిల్ 2 : ఆదిలాబాద్ జిల్లాలో కలెక్టర్ రాజర్షి షా వైవిధ్య ఆలోచన రూపమైన ఆరోగ్య పాఠశాల ప్రత్యేక కార్యక్రమానికి ప్రతిష్టాత్మకమైన జాతీయ స్థాయి స్కోచ్ అవార్డు దక్కిన విషయం తెలిసిందే. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో తెలంగాణ మాదిగ జేఏసీ జిల్లా కమిటీ నాయకులు కలెక్టర్ రాజర్షి షానుు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఇక్కడ జేఏసీ జిల్లా ఇన్‌చార్జి మోతే బారిక్‌రావ్, జిల్లా అధ్యక్షుడు మల్యాల మనోజ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు నక్క రాందాస్, జిల్లా ఉపాధ్యక్షుడు కత్తి గంగాధర్, పట్టణ అధ్యక్షుడు మహేందర్ ఉన్నారు.

ధాన్యం కొనుగోళ్లు పకడ్బందీగా నిర్వహించాలి

నిర్మల్ చైన్‌గేట్, ఏప్రిల్ 2 : యాసంగి వరి ధాన్యం కొనుగోళ్లు పకడ్బందీగా నిర్వహించాలని నిర్మల్ కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ సమావేశమందిరంలో సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ త్వరగా ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. ధాన్యం విక్రయించిన 24 గంటలలోపు ఆన్‌లైన్ ట్యాబ్‌లో ఎంట్రీ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ కిశోర్‌కుమార్, ఆర్డీవో రత్నకళ్యాణి, జిల్లా వ్యవసాయ అధికారి అంజిప్రసాద్, పౌరసరఫరాల జిలా మేనేజర్ సుధాకర్, ఇన్‌చార్జి డీఆర్డీవో శ్రీనివాస్, ఇన్‌చార్జి ఏడీ మార్కెటింగ్ గజానంద్, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్‌గోపాల్, డీసీవో అధికారి రాజమల్లు, రైస్‌మిల్లర్లు, లారీ ట్రాన్స్‌పోర్ట్ ప్రతినిధులు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎద్దు కడుపులోంచి తిన్న బట్టలు తీసివేత

గుడిహత్నూర్, ఏప్రిల్ 2 : మామిడి గూడ గ్రామానికి చెందిన ఓ రైతు ఎద్దు కడుపులోంచి పశువైద్యులు శస్త్రచికిత్స ద్వారా బట్టలు తీశారు. కొద్ది రోజుల నుంచి ఉబ్బసం గ్యాస్ వ్యాధి తో ఎద్దు ఇబ్బంది పడుతుండగా ఆ ఎద్దు యజమాని సుదర్శన్ సంబంధిత పశువైద్యాధికారులకు సమాచారం అందించాడు. పశువైద్యాధికారులు రాథోడ్ దూదిరాం, సురేశ్, వంశీకిరణ్, శ్రీకాంత్ చేరుకొని శస్త్ర చికిత్స ద్వారా ఎద్దు పొట్టలోనున్నా బట్టలను తీశారు.

అప్రకటిత విద్యుత్ కోతలు

వెల్డింగ్ పనులు చేస్తున్న సోహెల్

బైంసా/ఖానాపూర్, ఏప్రిల్ 2 : నిర్మల్ జిల్లా ఖానాపూర్ నియోజకవర్గంలోని ఖానాపూర్, పెంబి, కడెం మండలాల్లో, ముథోల్ నియోజకవర్గంలోని భైంసాలో విద్యుత్ కోతలు అధికమయ్యాయి. అధికార, అనధికర కోతలతో పట్టణ, మండల వాసులు వ్యాపారస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పిండి గిర్ని, కరెంట్ మోటర్ వైండింగ్, కటింగ్ షాపు, కూలర్ రిపేరింగ్ షాపు, హోటల్స్, ఇంటర్‌నెట్ షాపు యాజమానులతో పాటు రైతులు తిప్పలు పడాల్సి వస్తుందని వాపోతున్నారు. విద్యుత్ సరఫరాలో హెచ్చ తగ్గులు కూడా ఉండడంతో గృహోపకరణాలు పాడవతున్నాయని పలువురు వాపోతున్నారు. అంతేగాకుండా తరచూ కరెంట్ వచ్చి పోతుండడంతో జిరాక్స్ సెంటర్ల దుకాణాలలో, వెల్డింగ్ షాపులో పలువురి ఇండ్లలో వస్తువులు చెడిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

కరెంట్ కోతలతో ఇబ్బందులు

మా దగ్గర కరెంట్ కోతలు ఉన్నాయి. రోజుకు రెండు, మూడు సార్లు కరెంట్ తీసేస్తున్నారు. పనులు చేస్తుండగా కరెంట్ తీసేయడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. గత ప్రభుత్వంలో 24 గంటలు కరెంట్ ఉండేది. ఎలాంటి సమస్య లేకుండా సక్రమంగా పనులు చేసుకునే వాళ్లం. -సోహెల్, వెల్డింగ్ మెకానిక్

సర్వాయి పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తి మరువలేం

నిర్మల్ అర్బన్, ఏప్రిల్ 2: సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తి మరువలేనిదని నిర్మల్ జిల్లా అదనపు కలెక్టర్ కిశోర్ కుమార్ అన్నారు. బుధవారం నిర్మల్ కలెక్టరేట్ కార్యాలయంలో పాపన్న గౌడ్ వర్ధంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వివిధ కుల సంఘాల నాయకులు నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారి శ్రీనివాస్, సీపీవో జీవరత్నం, గిరిజన సంక్షేమ అధికారి అంబాజీ, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శంకర్, లీడ్ బ్యాంకు మేనేజర్ రాంగోపాల్, కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఎదులాపురం, ఏప్రిల్ 2: జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ సమావేశ మందిరంలో సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి నిర్వహించారు. లెట్టర్ రాజర్షి షా పాల్గొని పాపన్న చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, బీసీ వెల్ఫేర్ అధికారి రాజలింగు, బీసీ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

ఫోన్ దొంగలించి డబ్బులు కాజేత

బజార్‌హత్నూర్, ఏప్రిల్ 2: బజార్‌హత్నూర్‌కు చెందిన దీసి పండరి ఫోన్ దొంగలించి ఫోన్‌పేలో నుంచి రూ. 22,600 కాజేసిన ఘటన బుధవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం. మార్చి 23వ తేదీన బంధువుల ఇంట్లో జరిగే శుభకార్యానికి భైంసా వెళ్లే క్రమంలో ఇచ్చోడ నుంచి నిర్మల్‌కు వెళ్తున్న బస్సులో గుర్తు తెలియని అపరిచితుడు తన ఫోన్ దొంగలించడమే కాకుండా ఫోన్ పే నుంచి రూ.22, 600 కజేశాడు. దీంతో వెంటనే బ్యాంకు అధికారులను సంప్రదించగా మన్నూర్ పెట్రోల్ బంక్ లో నుంచి స్కానర్ ద్వారా రూ.1 400, ఆదిలాబాద్‌లోని పెట్రోల్ బంక్ లోని స్కానర్ ద్వారా రూ.7,200 కజేసినట్లు బ్యాంకు అధికారులు తెలిపారు. తీరా ఆ పెట్రో బంక్ వద్ద ఉన్న సీసీ కెమెరాల్లో వెతికితే వ్యక్తి అనావాళ్లు సరిగ్గ కనిపించకపోవడంతో భైంసా పోలీస్ స్టేషన్‌లో న్యాయం చేయాలని బాధితుడు ఫిటిషన్ ఇచ్చినట్లు తెలిపారు.

సాధనా పాఠశాలలో సంక్రాంతి సంబరాలు

బాధితుల సమస్యలువింటున్న నిర్మల్ ఎస్పీ జానకీ షర్మిల

భైంసా, ఏప్రిల్ 2 : బాధితులకు సత్వర న్యాయం చేయడానికే ప్రజా ఫిర్యాదుల విభాగం నిర్వహిస్తున్నామని నిర్మల్ ఎస్పీ జానకీషర్మిల అన్నారు. బుధవారం భైంసా ఎస్పీ క్యాంపు కార్యాలయంలో గ్రీవెన్స్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీ దారుల నుంచి ఫిర్యాదులు స్వీకరించి ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరగా పరిష్కరించాలని ఆదేశించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏఎస్పీ అవినాశ్ కుమార్, సీఐలు, గోపీనాథ్, నైలు, మల్లేశ్, భరోసా సెంటర్ సిబ్బంది జ్యోతి, శిరీష, క్యాంపు ఇన్‌చార్జి రఘువీర్ పాల్గొన్నారు.

సన్న బియ్యం పంపిణీ ప్రారంభం

తలమడుగు/తాంసి, ఏప్రిల్ 2: ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండలం సుంకిడి గ్రామంలోని రేషన్ దుకాణంలో, తాంసి మండలంలోని హస్నాపూర్ గ్రామంలో సన్న బియ్యం పథకాన్ని కలెక్టర్ రాజర్షి షా ప్రారంభించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, డీఎస్‌వో వాజీద్, తలమడుగు తహసీల్దార్ రాజ్ మోహన్, ఎంపీడీవో శేఖర్, డీటీ ప్రభాకర్, రేషన్ డీలర్ రమేశ్, తాంసి తహసీల్దార్ లక్ష్మి, మాజీ వైస్ ఎంపీపీ ముచ్చ రేఖ రఘు, మాజీ సర్పంచ్ జ్యోతి నర్సింగ్ పాల్గొన్నారు.

ఉట్నూర్ రూరల్, ఏప్రిల్ 2 : ఉట్నూర్ మండలంలోని కొత్తగూడ, పులిమడుగు గ్రామాల్లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని సబ్ కలెక్టర్ యువరాజ్ మర్మాట్ ప్రారంభించారు. ఇంద్రవెల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ జైవంత్‌రావ్, ప్రజలు పాల్గొన్నారు.

BEFORE THE HON'BLE TELANGANA STATE CONSUMER DISPUTES REDRESSAL COMMISSION AT : HYDERABAD
FAIA No. OF 2025
I N
FAIA No. 2222 OF 2024
I N
F. A. No. 892 OF 2024
Between;
Reliance General Insurance Company Limited, Rep by its Branch Manager, Branch Office: 1st Floor, Vijetha Sajeevani, H No. 6-4-8, Opp Gandhi Hospital, Musheerabad, Hyderabad - 500020
...Petitioner/Appellant/Opposite party
AND
Meer Ashraf Ali, S/o Meer Wazeer Ali, Age 51 years, Occ: Auto Driver-cum-Owner, Of Auto Rickshaw Bearing Reg No. AP 25 W 5885, R/o H No. 4-87, Shanti Nagar Adilabad, District- Adilabad
...Respondent/Respondent/Complainant
Whereas the appellant namely Reliance General Insurance Co Ltd, have filed the above Appeal case against Meer Ashraf Ali against orders in CC 80 of 2021 District Consumer Commission, Adilabad, Telangana.
The Hon'ble Telangana state consumer Dispute Redressal Commission was pleased to order for publication vide order dated 11/03/2025, for sole **Respondent Meer Ashraf Ali presence in the delay application vide FAIA 222 of 2024 for delay of 103 days in preferring the Appeal.** Therefore, you are hereby directed to appear before the Hon'ble Telangana state consumer Dispute Redressal Commission, Opp Sridhar function hall, at Khairatabad